# GLOBAL TELUGU CHRISTIAN MINISTRIES

Founder & President



Apo. Rev. Dr. Livingston Gadde

# NEWS LETTER

Co - Founders



Dr. David Chigurupati



Rev. Dr. Joseph Paturi
Vice - President

For Private Circulation only

September - December 2017

డియర్ జీటీసీయెమ్మర్స్,



రెవ. ప్రియనాథ్ రూఫస్
ఎక్సెక్యుటివ్ డిరెక్టర్, జీటీసీయెం

త్వరలో రానైయున్న యేసుక్రీస్తు నామంలో మీకు శుభాలు. ఈ న్యూస్ లెటర్ రూపంలో మిమ్మల్ని పలకరించి మూడు నెలలు దాటిపోయింది. గత మాసం 20 నుండి 22 వరకు సిడ్నీలో జరిగిన వల్డ్ తెలుగు క్రిస్టియన్ సమిట్ పనుల్లో తలమునకలైయున్నందువలన ఇంతకన్నా ముందుగా ఈ న్యూస్ లెటర్ మీకందించలేక పోయాను. ఆసక్తితో చదువుతోన్నవారు ఫోన్స్ చేసి న్యూస్ లెటర్ కొరకు ఎదురుచూస్తోన్నాం అన్నారు. వారి ఆసక్తిని బట్టి దేవుని స్తుతిస్తోన్నాను.

2012 నుండి ఇప్పటివరకూ ఐదు వల్డ్ సమిట్స్ జరిగిపోయాయ్. టైమ్ చాలా స్పీడ్‌గా గడచిపోతుంది. దైవకార్యాలు నిరాటంకంగా జరిగిపోతోన్నాయ్. దేవునికి స్తోత్రాలు. గత క్రిస్మస్ ఇష్యూలో లండన్ సమిట్ న్యూస్ మీకందించాను. ఈ ఇష్యూలో సిడ్నీ సమిట్ న్యూస్ కూడా మీకందించబడుతుంది. సిడ్నీ సమిట్ ప్రపంచ తెలుగు క్రైస్తవ సంఘానికి దీవెనకరంగా, ప్రభువుకు మహిమకరంగా జరగాలని ప్రార్థించిన మీకందరికీ వందనాలు.

సిడ్నీ సమిట్‌లో పాల్గొన్న వారికందరికీ అభినందనలు. రాబోయే సంవత్సరాల్లో ఇంకా ఎక్కువ ఆసక్తితో ప్రపంచ నలుమూలలా విస్తరించివున్న తెలుగు క్రైస్తవులు పాల్గొనాలనీ, జీటీసీయెమ్ దర్శనం గూర్చి అవగాహన కలిగి వుండాలనీ ఆశిస్తోన్నాను. నూతన సంవత్సరం మీ వద్దకు మరెక్కువ దీవెనలతో రావాలని ప్రార్థిస్తోన్నాను.

**"ప్రభువు ఆత్మ నా మీద ఉన్నది బీదలకు సువార్త ప్రకటించుటకై ఆయన నన్ను అభిషేకించెను. చెరలో నున్న వారికి విడుదలను, గ్రుడ్డివారికి చూపును (కలుగునని) ప్రకటించుటకును నలిగిన వారిని విడిపించుటకును ప్రభువు హితవత్సరము ప్రకటించుటకును ఆయన నన్ను పంపియున్నాడు". (లూకా 4:18, 19)**

కొన్ని సంఘాల్లో క్రిస్మస్ స్పిరిట్ అప్పుడే ఊపందుకొంది. సింగింగ్, స్కిట్స్ ప్రాక్టీస్ ముమ్మరంగా జరుగుతోంది. హిస్టారికల్ పోయింట్ ఆఫ్ వ్యూలో చూస్తే బహుషా భూమిమీద ఉద్భవించిన ఒక పునీతుని జన్మదినం రెండువేల సంవత్సరాలకు పైగా ప్రపంచవ్యాప్తంగా మహా వేడుకగా జరుపుకోవడం క్రీస్తుకు మాత్రమే చెందిందనే విషయం పరమ సత్యం. కొన్ని దేశాల్లో సెప్టెంబర్ నెలలోనే క్రిస్మస్ షాపింగ్ ఆరంభమైపోయింది. డిసెంబర్ 6వ తేదీకల్లా ఊరూరా స్టార్స్ జిలుగువెలుగులు కన్నుల పండుగ చేస్తాయి. దేవునికి స్తోత్రాలు. క్రిస్మస్ సీజన్ బాహ్యానందంగా కొందరు జరుపుకొంటుంటే మరికొందరు హృద్యానందంగా జరుపుకొంటున్నారు. కొందరు క్రిస్మస్ భావాన్ని, అనగా క్రీస్తు జన్మించిన కారణాన్ని జీవితంలో అనుభవించిన వారైతే మరి కొందరు ఇంకా ఆ అనుభూతిని అనుభవించని స్థితిలో వున్నారు. క్రిస్మస్‌ను రియాలిటీ లో అనుభవించాలంటే –

1. **క్రిస్మస్ ఈజ్ సెలెబ్రేషన్ ఆఫ్ రిడెంప్షన్ (విమోచన కార్య ఉత్సవము):** విమోచన కార్యాన్ని అనుభవించినవారు క్రిస్మస్ కాలంలో విమోచనానుభవము లేని తమ సోదరీ సోదరుల విమోచన కొరకు ప్రార్థించడం సమంజసమని గుర్తించాలి.
2. **క్రిస్మస్ ఈజ్ ఎ సెలెబ్రేషన్ ఆఫ్ షేరింగ్ (పంచుకొను ఉత్సవము):** మన క్రిస్మస్ వేడుకకు వేసుకున్న బడ్జెట్‌లో కనీసం పది నుండి పదిహేను శాతం మిషనరీల కొరకూ, పేదలకొరకూ, అనాథలకొరకూ, రోడ్లమీద పడివున్న అభాగ్యులకొరకూ, కుష్టురోగులకొరకూ ఖర్చు చేయాలి. ఇది మన ఉదారతకన్నా మన క్రైస్తవ విధి అని భావించాలి. ఈ అభ్యుదయ భావాన్ని మన పిల్లలకు నేర్పాలి. ఇది చేయకుంటే నీ క్రిస్మస్ నీ యింటికే పరిమితమౌతుంది తప్ప పరలోకంలో ఆనందాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ కలుగజేయదు. యెషయా 61:1 లోనూ, లూకా 4:18 లోనూ "దీనులకు సువర్తమానము" అని వుంది. ఇది గాస్పెల్ కాలానికి (న్యూ టెస్ట్‌మెంట్ టైమ్) సంబంధించిన బోధ కాదు. యేసుక్రీస్తు పుట్టుకతో సువార్త అనే కాన్సెప్ట్ ప్రబలింది.దానికి 740+30=770 సంవత్సరాల పూర్వకాలానికి సంబంధించిన ప్రవచనం. ఆకాలంలో, అలానే యేసు పరిచర్య ప్రారంభోపన్యాసం లో దీనులకు సువార్తంటే 'యేసు విమోచన కార్యమని' అప్పటి ప్రజలెలా అర్థం చేసుకొంటారు? దీనులంటే వారి అవగాహనలో సోషల్ స్టేటస్ లేనివారనీ, ఇంకా లూకా సువార్తలోని ట్రాన్స్లేషన్ చూస్తే– 'పేదల'నీ వుంది గనుక

వారికి అర్ధమయేంత వరకు సువార్త అంటే 'ఆహారం, వస్త్రం, వసతి తదితర సహజమైన' వాటికి సంబంధించిన వార్త అనే భావం మాత్రమే వారికి స్ఫురిస్తుంది. యేసు ఈ మాటలు చదివినప్పుడు నజరేతు సమాజమందిరంలోని ప్రజలు ఆనందించారని కూడా వుంది. దీన్ని బట్టి ప్రాధమికంగా సువార్త అంటే అత్యవసరమైన వాటిని తీర్చే విధానం మాత్రమేనాని వారు గ్రహిస్తారు. లేమిలోనున్న వాడికి విజ్ఞానం, ఆత్మ ప్రబోధం అవసరతలే కాదు. వారికి అవి సువార్త ఎంతమాత్రమూ కాదు. ఒరిజినల్ హీబ్రూ భాషలో ఇది "న్యూస్ గుడ్" (news good) అని వుంది. 1611 ఒరిజినల్ KJV లో "గుడ్ ట్రైడింగ్స్" (good things) అని వుంది. గుడ్ న్యూస్ అయినా గుడ్ ట్రైడింగ్స్ అయినా బీదలకు ఆకలి తీర్చేదే సువార్త. ఆకలి తీరితే మనసు కుదుట పడుతుంది. మంచిమాటలెన్నైనా వింటాడు. అందుచేత అభాగ్యుల భౌతిక పరమైన అవసరతలను తీర్చడం సువార్తలో ఒక ప్రాముఖ్యమైన భాగం అని గుర్తిద్దామ్. అంటే మన తాతల వద్దకు మిషనరీలు స్కూల్స్, హాస్టల్స్ స్థాపించి సువార్త ప్రకటించిన విధానం. ఈరోజుకీ అది ప్రకటనా విధానం కావాలి. అంటే ప్రజల భౌతిక అవసరతల్ని గూర్చి స్పృహ కలిగివుండాలి.

3. **క్రిస్మస్ ఈజ్ ఎ సెలెబ్రేషన్ ఆఫ్ మెసేజ్ (సందేశాత్మక ఉత్సవము):** మన సంఘాల్లో వేడుకలకన్నా క్రిస్మస్ మెసేజ్‌కు ప్రాధాన్యతనివ్వాలి. క్రిస్మస్ మెసేజ్‌కు ప్రాధాన్యతనిచ్చే సంఘంలో క్రిస్మస్ కార్యక్రమానికి మన క్రైస్తవేతర స్నేహితులనాహ్వానించాలి. కన్వర్ట్ చేయడానికి కాదు. అది కేవలం పరిశుద్ధాత్ముని క్రియగనుక దానిగూర్చి మనం కష్టపడి సాధించేదేమి వుండదు. పరిశుద్ధమైన మనస్సుతో పనిచేసినపుడు పరిశుద్ధాత్ముడు మన ప్రమేయం లేకుండానే పనిచేస్తాడు. అనేకమంది క్రైస్తవేతర సోదరీసోదరులకు క్రిస్మస్ ఒక వేడుకగా మాత్రమే తెలుసు. కానీ క్రీస్తు జన్మ కారణ రహస్యం తెలియదు. క్రీస్తు జన్మించింది కొందరికొరకే కాదు, అందరికొరకూనని వారు తెలుసుకోవాలి. ఇది సాధించాలంటే 'నన్ను ప్రసంగానికి పిలిస్తే బాగుండు'ననుకొనేవారిని ఎంతమాత్రమూ పిలవకూడదు. వారు స్వార్ధాన్ని మెప్పించుకొనేవారు గనుక పరిశుద్ధాత్మ క్రియ జరగదు. ఫలానా స్పీకర్ వాక్చాతుర్యం గలవాడు గనుక, అతని భాష అందర్నీ ఆకట్టుకొంటుంది గనుక, మంచి జోక్స్ వేసి ప్రజల్ని లైవ్లీగా వుంచుతాడు గనుక పిలవాలి అనుకొంటే అసలు నీవు పరిశుద్ధాత్మ కార్యానికీ, అపవిత్రాత్మ కార్యానికీ తేడా గ్రహించలేని వాడవనీ, వివేచనావరం లేనివాడవనీ లోకానికి అర్ధమైపోతుంది. ప్రార్ధనాపరులైన ప్రాక్టికల్ క్రిస్టియన్స్ ను పిలిస్తేనే పరిశుద్ధాత్మ క్రియ జరుగుతుంది. మీ చర్చ్‌లో క్రిస్మస్ ప్రోగ్రామ్‌కు సార్ధకత కలుగుతుంది.

4. **క్రిస్మస్ ఈజ్ ఎ సెలెబ్రేషన్ యూజ్‌ఫుల్నెస్ (ప్రాయోజనాత్మక ఉత్సవము):** కొన్ని సంఘాల వద్ద ఖజానా దండిగానే వుంది. అలాంటి సంఘాలు క్రిస్మస్ ఆడంబరాలకొరకు చాలా ధనాన్ని వెచ్చిస్తోన్నాయి. అట్టహాసాన్ని ఆమడ దూరంలో వుంచి, ఈ క్రిస్మస్ జ్ఞాపకార్ధంగా ప్రజాహితమైన ఫలానా కార్యం చేద్దామని ఆలోచించాలి. ప్రభుత్వాన్ని కన్సల్ట్ చేసి ఏదైనా ఒక శాశ్వత ప్రయోజనకరమైన పథకాన్ని చేపట్టాలి. ఒక స్లమ్ ఏరియాలో కుళాయి వేయించడం మొదలు రోడ్డు వేయించడం వరకూ, ఇంకా పెద్ద కార్యాలు కూడా చేయొచ్చు. పౌరులుగా ఇది మన బాధ్యత కూడానూ. ఇలాంటి బహుళ ప్రయోజనాత్మక కార్యానికి మతంతో సంబంధం లేదు. ఎవరికైనా చేయొచ్చు. క్రీస్తు ప్రేమను గూర్చి, మదర్ థెరిస్సాను గూర్చి మాట్లాడేవారు ఇలాంటి కార్యాలు చేయొద్దా?, ఇలా చేసినపుడు నీదేశం గూర్చి నీకున్న భక్తి బహిర్గతమౌతుంది. ఎవరో మెచ్చుకోవాలనీ, అవార్డ్ ఇవ్వాలనీ కాదు. ప్రభువు ప్రేమను చూపించడానికి మాత్రమే!

5. **క్రిస్మస్ ఈజ్ ఎ సెలెబ్రేషన్ ఆఫ్ ఛారిటీ (పేదలకు సహాయాన్నందించే ఉత్సవము):** చీరలూ, దుప్పట్లూ తదితరమైనవి పంచిపెట్టేవారు మన్నికైనవాటిని కొనాలి. మొక్కుబడి సరుకు దేవునికి అసహ్యంగా వుంటుంది. ఎవరో ఫ్రీగా ఇస్తోన్నారుగనుక ఏదైనా ఫరవాలేదు అనుకోకూడదు. క్లాత్ బేనర్‌కి కూడా కక్కుర్తి పడకూడదు. నంబర్ గేమ్ మంచిది కాదు. రిపోర్ట్స్ కొరకు చేయడం మరీ హీనమైన పని. ఇంటింటికీ తిరిగి కలెక్షన్స్ చేసి ఈలాంటి పనులు చేయనక్ఖరలేదు. ప్రతీ యింటిలోనూ క్రిస్మస్ ఖర్చులు అధికంగానే వుంటాయి గనుక సంఘంలో చెదపట్టుకుపోతోన్న సొమ్మును పైకితీస్తే సరిపోతుంది.

NB: చెదపట్టుకుపోతోన్న సొమ్మంటే పరలోకానికి తీసుకు వెళ్లలేని కార్యక్రమాల కొరకు దాచుకొన్న సొమ్మని అర్ధం. సువార్తకు వాడకుండా రాళ్లూ రప్పలకూ దాచుకొన్న ధనమని అర్ధం. ఈలాంటి కార్యక్రమాలు సంఘాలే కాదు. కుటుంబాలూ, వ్యక్తులు కూడా చేయొచ్చు. క్రీస్తు ప్రేమను ప్రకటించలేని క్రిస్మస్ కార్యక్రమాలు అర్ధరహితంగా వుంటాయి. క్రిస్మస్ విలువను దిగజారుస్తాయి. టేక్ కేర్!
"ప్రజలందరికీ కలుగబోవు మహాసంతోషకరమైన సువర్తమానా"న్ని మన మందిరాల నాలుగ్గోడల మధ్య బిగించుక్కూర్చోవడం వాక్యానికి విరుద్ధమౌతుంది. "ప్రజలందరికీ" అన్న దూత సమాచారాన్ని 'మాకందరకూ' అని మార్చుకొనే తప్పుడు ప్రచారం మనం చేయకుందుము గాక! 2017 సంవత్సరం క్రిస్మస్‌ను ప్రజల్లోనికి తీసుకువెళదాం.

**మనోవాక్కాయకర్మలతో క్రిస్మస్‌ను ఆచరించేవారికందరికీ క్రిస్మస్ దీవెనలు;**
**పాఠకులందరికీ క్రిస్మస్ శుభాలు. -రూఫస్**



# A REPORT ON WTCS SYDNEY 2017

After much prayer and planning, 9th World Telugu Christian Summit (WTCS) was successfully held in Sydney, Australia from October Friday 20th to Sunday 22nd, 2017. It was a historic and God honoring event. Delegates from around the world started arriving on October 19 and were received with warm welcome at Sydney International Airport by the conference coordinator Mr. Eward Alury and his team. The countries represented include India, Kuwait, Oman, United Kingdom, Canada, United Sates of America and New Zealand, besides several cities in Australia. Over 300 delegates attended the conference. Comfortable accommodations were arranged at Hotel Quest Bella Vista in Blacktown area for all the overseas delegates.

The conference was hosted in the facilities of New Life Christian Church, 240 Richmond Road, Wood Croft NSW 2767. The theme of the conference was **My Utmost for His Highest** based on Corinthians 8:7 "*Therefore, as ye abound in everything, in faith, and utterance, and knowledge, and in all diligence, and in your love to us, see that ye abound in this grace also*".

The conference commenced on Friday, the 20th morning with inauguration by Apo. Rev. Dr. Livingston Gadde, Founder- President of GTCM, Kuwait. He offered opening prayer, brought greetings, reflected on the history, purpose, mission and ministry of GTCM. He shared a challenging message on the theme. The theme song composed by Mrs. Madhuri Marian was introduced and led by the Sydney Choir. The Souvenir that was specially prepared for this conference was dedicated and released during the inaugural session. Dr. David Chigurupati, Co-Founder & Patron and Rev. Dr. Joseph Paturi, Co-Founder & Vice President participated in the inaugural proceedings. Rev. Dr. Joseph Paturi moderated the opening session while Dr. David Chigurupati offered closing prayer.

There were a total of 7 plenary sessions from Friday 20th to Sunday22nd including the inaugural session on Friday morning and the concluding session on Sunday evening. Well experienced men of God from different denominational backgrounds spoke on various topics based on the conference theme. These speakers included Apo. Rev. Dr. Livinston Gadde, Rev. Dr. B.C. Paul, Rev. Brian Vaatstra (Pastor of the host church New Life Christian Church), Rev. Dr. G. Samuel, Rev. Bhaskar, Rev. Sam Babu and Rev. Dr. Joseph Paturi. Apo. Rev. Dr. Livinston Gadde spoke in the very first inaugural session and Rev. Dr. Joseph Paturi spoke in the concluding session. GTCM Conference Declaration was made in unison by the delegates as it was read out by Rev. Dr. B.C. Paul in the final session. Vote of thanks was proposed by Mr. Eward Alury. A group picture of all the delegates was also taken. The WTCS Sydney 2017 concluded with prayer and benediction by Apo. Rev. Dr. Livinston Gadde.

In all there were 8 seminars conducted in the afternoons on Friday and Saturday. Several experienced pastors and Christian leaders presented seminars on the assigned seminar titles based on the conference theme. Out of these 8 seminars, 4 were designated for men and 4 were designated for women. The seminar presenters included well experienced God's servants like Rev Dr. Joseph Ravela, Rev. Dr. Vijaya Kumar, Rev. Dr. Joseph Suppogu, Rev. Ravi Musku, Sis. Shobha Charles, Rev. Salomi Pandi, Sis. M. Leelavathi, and Sis. Eva Samuel. All the messages and seminars were well received by the delegates and they were truly blessed as testified by them in the evaluation instruments and also during the reflections time in the last plenary session.

Leaders from within Australia, New Zealand and also from abroad had moderated various plenary sessions and seminar tracks. Praise and Worship was provided in various sessions by choirs from different cities in Australia and abroad. Gifted singers were given opportunities to sing special numbers during the plenary sessions. During the plenary sessions, ministry reports were presented by the concerned area leaders covering various continents, countries including Australia and New Zealand. Greetings via video were conveyed to the delegates by Dr. Bill Newman of Billy Graham Evangelistic Association Australia and also by Dr. Ken Ham, President of Answers in Genesis Ministries in USA. Some delegates who are authors released their books and also some delegates who are singers released their albums with dedicatory prayers offered by GTCM leadership. A children's drama and a youth skit were presented in evening sessions telling about the truth of creation, the fall of man and the hope and redemption we have in Jesus Christ.

A special highlight of the conference was the presence and participation of Rev. Hon. Fred Nile MLC; Mr. Stephen Bali, Mayor of Blacktown; Mr. Susai Benjamin, Councilor, Blacktown Council; Mr. Kevin Conolly, Member of Parliament (Riverstone); and Mr. B. Vanlalvawna, Consulate General of India along with his wife during plenary session on Saturday morning. They brought their greeting and best wishes to the delegates.

After the conference, an enjoyable 3-day sightseeing tour from October 23 to 25 was organized to see many beautiful places of interest like Sydney Opera House, Sydney Harbor, Blue Mountains, The Entrance and Pelican Feeding at Memorial Park. Ample time was also provided for shopping to pick up some souvenirs. Lovely breakfasts, lunches, snacks and dinners were provided throughout the conference and tour days.

However, in the midst of all these wonderful things, there were some challenging situations as well. Some scheduled speakers and registered participants could not get their visas on time to come and be a part of the conference. But our Sovereign God took care of all the necessary adjustments in the program logistics. We had Ministry Reports of various areas presented by Dr. David Chigurupati – North America, Mrs. Salomi Pandi – UK, Mr. Jaya Raj Parise – Oman, Mr. Peter Ravela – New Zealand, Dr. Prasanth Ganthala – Melbourne, Me. Charles Nallimelli – Gold Coast and Brisbane and Dr. Regi Paul (Chicago) of Youth Ministry. GTCM Board Members like Rev. Dr. B. C. Paul and Mrs. Usha Paul also were present. Further, on Friday in the midnight (early hours of Saturday), fire alarm went off in the hotel and all the delegates and other occupants in the 5-storey hotel had to vacate their rooms and come down the steps to the ground floor level to gather in the lobby area for safety. But after an hour-long search to find the cause of fire in the hotel, the fire officials and police authorities gave clearance to the delegates and other occupants go back to their respective rooms. We praise the Lord for His protection.

Finally, on Thursday, the 26th many delegates returned to their respective cities and counties with a warm send off by the Sydney Team, while some chose to extend their stay to spend a little time with family and friends.

Here is another opportunity for those who would like to consider an international conference experience. As announced in WTCS Sydney 2017, we have prayerfully scheduled to host **Far East Continental Conferences** in February 2018. Back to Back Double Advantage: **Gold Coast, QLD, Australia** February 16-18, 2018 (Friday Evening to Sunday Noon) and **Auckland, NZ, New Zealand** February 23-25, 2018 (Friday Evening to Sunday Noon). Please pray and participate!

# WTCS - SYDNEY 2017 - PHOTOS



# WHY INCARNATION?



Dr. Joseph Paturi

**WHY INCARNATION?**

Incarnation means in-flesh. God became incarnate. God was manifested in the flesh. Jesus took on flesh. This is a wonderful theme. In this writing, I would like to present a well researched Scriptural position, which stands up to Biblical scrutiny. This writing aims at providing timeless truths to help secure a solid answer to the question "Why Incarnation?" Why this should matter to us? Let us explore.

**1. The Prophecy:** Jesus became a man to satisfy the prophecies. Jesus is unique in the way He fulfilled the prophecies. The prophet Isaiah wrote about Jesus nearly 800 years before His birth (Isaiah 7:14). Jesus literally fulfilled more than 300 prophecies about His first coming. There had to be a family lineage - a rod out of the stem of Jesse. There had to be a place of birth - the Bethlehem of Judea (Micah 5:2). The possibility of all these prophecies being fulfilled in one person is impossible by any human mechanism, unless it is God's making. Further, angels witnessed about His birth. Gabriel announced to Mary that she was to bear a Son conceived of the Holy Spirit and call His name Jesus for He shall save His people from their sins (Luke 1:26-35). The angel announced to Joseph of the virgin birth of Jesus. So Jesus came into the world in the fullness of time and fulfilled the prophecies.

**2. His Birth:** Jesus is unique in the way He was born. God being manifest in the flesh was an extraordinary event. It was a supernatural birth that it had to fall outside the realm of nature. Jesus was born to a young virgin named Mary conceived by the Holy Spirit. He was the earthly child of the heavenly Father and the heavenly child of an earthly mother. God chose a stable, not a palace. God chose a feeding trough, not a crib lined with satin cloth. God chose swaddling clothes, not nice little baby suites. Jesus was the King of kings yet, He had no room to stay in an inn in Bethlehem. In His birth, the divinity embraced humanity, royalty embraced poverty and eternity embraced time. The invisible God became visible and transcendent God became imminent. The heavenly God stepped down unto earth.

**3. His Life:** It was God who became man, not man who became God. Jesus always had a divine nature. In incarnation He took on a human nature too. He was 100% God and 100% man at the same time. Though He lived for a short period of time on this earth, He was the Alpha and the Omega, the first and the last, the beginning and the end. He was the Bread of Life, yet He was hungry. He was the Living Water, but He went thirsty. He could talk to multitudes at a time or He could talk to a man on a tree top, or a woman at the side of a well. The reason for incarnation was to reveal the infinite God to the finite mind of man.

**4. His Death:** The death of Christ on the cross was pre-figured in various types in the Old Testament. He voluntarily laid down His life. He offered Himself as a sacrifice for us to reconcile us to God. His death was the substitutionary atonement, His death was the ransom and His death was the propitiation for us. Jesus laid aside the crown of Glory to receive a crown of thorns. He was the King of kings, yet a king of this world sought to kill Him. He was killed by the unjust men. The purpose of incarnation was to provide a total sacrifice for the entire sinful world for redemption. He came from the adoration of heaven to the agonies of earth. He came from the blessings of heaven to the bruises of the earth. He came from the crown of heaven to the crucifixion of earth. He came from the delights of heaven to the degradation of earth. He came from the exaltation of heaven to the execution of earth. He came from the fellowship of heaven to the floggings of earth. He came from the glory of heaven to the ghastliness of earth. He died for our iniquities. He paid the price in full for all of us.

**5. His Resurrection:** The resurrection of Jesus was unique. The resurrection of Christ proves His deity. Jesus arose on from the dead, never to face death again. Our God is a living God. He is no longer in the tomb. The resurrection of Christ is the cornerstone of our Christian faith and gives us assurance of our own resurrection one day. He came to save us and secure our hope of heaven (Colossians 1:27). Without resurrection there is no gospel. Christ established victory over sin and death. He came to earth, died according to the scriptures, buried and rose on the third day. He ascended into heaven. Seated on the right hand throne of God, He provides the redeemed people with a High Priest, who can sympathize with our weaknesses and intercedes for us (Hebrews 4:15-16).

Jesus is unique among all other gods and goddesses in this world. Let us tell it to the world. He came to earth to seek and save the lost (Luke 19:10). Jesus is God's provision for our redemption. He is the unspeakable gift. May we receive this gift, if we have not already done so? If already saved by His grace, may we present this gift to our unsaved family members and friends and persuade them to receive Him as personal Savior. "***For God so loved the world, that he gave His only begotten Son, that whosoever believeth in him should not perish, but have everlasting life***" John 3:16. This is the Good News – the Gospel. The offer still stands. Will you consider Him today?

*God bless you and yours!*

# క్రైస్తవ నాయకుడు

(గత సంచిక తరువాయి)

8. ఇట్టి నాయకునికి దేవుడిచ్చిన దర్శనం నేరవేరడమే ప్రాముఖ్యం గనుక తన జీవితకాలం తర్వాత మినిస్ట్రీ ఫ్యూచర్ గూర్చి ఆలోచన కలిగి సెకెండ్ లైన్ లీడర్షిప్ ను తప్పనిసరిగా తయారుచేస్తాడు. తన జీవితకాలంలో ఎంతవరకు పని జరగాలి అనే ఖచ్చితమైన గమ్యాన్ని ఎరిగి దానికొరకు టార్గెట్ ప్లాన్ రూపొందించుకొంటాడు. అవసరమైతే ఎంత ఆయుష్షు అవసరమో అంచన వేసుకొని అంత ఆయుష్షును అనుగ్రహించమనీ, పనిచేయడానికి ఆరోగ్యాన్నీ, శక్తినీ ఇవ్వమని ప్రభువుని వేడుకొని దాన్ని పొందుతాడు. స్టాన్లీ. ఇ. జోన్స్ గారు సత్తాల్ ఆశ్రమ నిర్మాణాన్ని చేపట్టినప్పుడు ఓ మారు మరణాంతకమైన వ్యాధి సంభవించినప్పుడు ఈ విధంగానే ప్రార్థించి, పొందాననీ, ఫలాన సంవత్సరం చనిపోతాననీ 1966లో చెప్పగా విన్న నేను అలా జరిగిందని తెలుసుకొన్నాక ప్రభువును స్తుతించాను. నేనెరిగిన మరో దైవసేవకుడు తాను చేయవలసిన పని ఫలాన సమయానికి పూర్తవుతుంది కనుక అంతవరకూ ఆయుష్షు నిమ్మని ప్రార్థించి, పొంది, ఫలానా సంవత్సరం మధ్యలో ప్రభువు వద్దకు వెళ్లిపోతానని నాతో చెప్పాడు. నూటికి నూరు పాళ్లు అలా జరిగినప్పుడు ప్రభువును స్తుతించాను.

Note: అందరికీ ఇలానే జరగాలని రూల్ లేదని విషయాన్ని గుర్తిద్దాం.

9. దర్శనం పొంది పని చేసేవాడు ప్రతీ విషయంలోనూ ఆప్టిమిస్టిక్‌గా వుంటాడు. ఎంచేతనంటే దేవుని చేతిలోనూ, దేవుని చిత్తంలోనూ, దేవుని విధానంలోనూ ఉన్నాననే ధైర్యం వుంటుంది కనుక. ఇట్టి నాయకుడు పెసిమిస్టిక్ స్వభావానికీ, నెగిటివ్ అభిప్రాయాలకూ చోటివ్వడు. చేతిలో అవసరమైన సొమ్ము లేకపోయినా ఉందనే భావిస్తాడు. లేదని చెప్పడు. ఆరోగ్యం లేకపోయినా వుందనే భావిస్తాడు లేదని చెప్పడు. ఇట్టి పాజిటివ్ అభిప్రాయానికి కారణం దేవుడిచ్చిన పని, దేవుడు చెప్పిన విధానంలో చేస్తున్నాననే ధైర్యం అతనికి వుంటుంది కనుక. యోనాకు జేబు నిండా పైసలున్నాయి గనుక నీనెవేకు బదులు తర్షీషుకు బండి కట్టించుకొన్నాడు. మోషేతో "నేను దిగి వచ్చియున్నాను" (నిర్గమ 3:8,) "నిన్ను ఫరో యొద్దకు పంపెదను" (నిర్గమ 3:10), "ఈ కర్రను చేత పట్టుకొని దానితో ఆ సూచక క్రియలను చేయవలెను" (నిర్గమ 3:17), మోషే దేవుని కర్రను తన చేత పట్టుకొని పోయెను" (నిర్గమ 3:20). కర్ర ఏం రక్షిస్తుందిలే అనుకోలేదు.

Note: పని చేస్తే కూలి దొరుకుతుంది; కూలి దొరికాక పని కాదు. పని చేసినా కూలి దొరక్కపోతే ఒకవేళ ఎక్కడైనా పొరపాటు జరిగిందేమో చూడు. పొరపాట్లు సరిచేసుకొని దేవుని వైపు చూడు.

దేవుని పని చిన్నదైనా, పెద్దదైన అరణ్యములో ఇశ్రాయేలీయులను నడిపించినట్టే ఉంటుంది. ఇరవై ఐదు లక్షలకంటే ఎక్కువ ప్రజలకు ప్రయాణానికి వసతులన్నీ ఏర్పాటు చేసుకుని మోషే బయలుదేరలేదు. విలయం కేరి ఇండియా తెచ్చుకొన్న వస్తువులన్నీ అమ్ముకున్నాడు. మిగిలిన కత్తెరలు అమ్ముకొందారంటే నమ్మిన హితుడొకడు కత్తెర్లెత్తుకపోయాడు. కేరీ పస్తులుండడానికి నేర్చుకొన్నాడు. భక్తిగలనా స్నేహితుడొకరు "రూఫస్, నేను కూడా నీలానే ఉద్యోగానికి రిజైన్ చేసి సేవకొచ్చేద్దారని అనుకొంటున్నాను. ఇక మూడు సంవత్సరాలు ఉద్యోగం చేస్తే నాకు ఫుల్ పెన్షన్ ఎలిజిబిలిటీ వస్తుంది. నా భార్య పిల్లలకు లోటుండదు. ఫలానా సంవత్సరం, ఫలానా నెలలో నేను రిజైన్ చేయచ్చు" అన్నాడు. "నీవెప్పటికీ రిజైన్ చేయలేవని చెప్పాను." అలానే ఆయన రిజైన్ చేయలేకపోయాడు. "గాలిని గుర్తు పట్టువాడు విత్తడు, మేఘములను కనిపెట్టువాడు కోయడు" (ప్రసంగి 11:4). దర్శనం కలిగి, దేవుని విధానంలో పరిచర్య చేసే నాయకుడు 'కొండలతట్టు'చూడక దేవుని వైపే చూస్తాడు. అందుచేత ఆర్థిక అవసరతలలో మనుష్యులవైపు చూడ్డానికి ఇష్టపడడు. ఆర్థికావసరతల కొరకు ఎక్కువగా ప్రార్థించడు కూడా! తన కష్టాలు ఇతరులవద్ద ఏకరువు పెట్టడు. ఏకరువు పెట్టడమంటే దేవుడు తనను పట్టించుకోవడంలేదని ఇన్‌డైరెక్టుగా చెప్పడమన్నమాట. ప్రావిజన్ ఈజ్ గాడ్స్ అబ్లిగేషన్.

ఉదా: జెరుసలేంలోని బేతనీ కాన్వేంట్ నన్ సిస్టర్ లీలా ప్రయాణానికీ, భోజనానికీ చేతిలో డబ్బుల్లేకుండానే ప్రపంచమంతా తిరుగుతోంది. ఎప్పుడూ పేదరికంలోనే బ్రతుకుతున్నట్టుంటుంది. ఆమెకు సహాయం చేయాలని స్టాన్లీ.ఇ.జోన్స్ గారు ఆలోచించి 'నీవు ప్రపంచంలో ఎక్కడకు తిరిగినా నీ ప్రయాణ ఖర్చులు, భోజన ఖర్చులు నే భరిస్తానని' భరోసా ఇచ్చారు. అందుకు లీలా సమాధానం: "ఇది సాతాను శోధన. స్టాన్లీ నాకు సెక్యూరిటీ ఏర్పాటు చేస్తానంటున్నాడు. దేవుని చిత్తంలో బ్రతుకుతోన్నా నాకు సెక్యూరిటీ ఎందుకు?" అని ప్రశ్నించింది. ('ద వర్డ్ బికేమ్ ఫ్లెష్', స్టాన్లీ జోన్స్, సువార్త భవన్ పబ్లికేషన్, పేజ్ నెంబర్ 256). దేవునికి మోహమాటం ఉండదు. యేసు ప్రభువంటే పేతురుకు అవ్యాజమైన ప్రేమ. అందుచేత యేసు తాను పొందబోయే మరణం గూర్చి చెబుతోంటే, ప్రభువు మీద ప్రేమతో కడుపు తరుక్కుపోయిన పేతురు, "ప్రభువా అది నీకు దూరమగును గాక" అన్నాడు. అందుకు యేసు సమాధానం: "సాతానా, నా వెనుకకు పొమ్ము; నీవు నాకు అభ్యంతర కారణమైయున్నావు; నీవు మనుష్యులసంగతులనే తలంచుచున్నావు గానీ దేవుని సంగతులను తలంపక యున్నావని పేతురుతో చెప్పెను." (మత్తయి 16:22-23). లోకోపయుక్తమైన ఆలోచనలు వ్యర్థం. దేవుని కోణంలో నుండి మన పని తీరు పరిశీలించాలి.

10. ఈ నాయకుని మాటలూ, చేతలూ ప్రసంగాలు, పనులూ తనకున్న వాక్యావగాహన మీద, అనుభవం మీదా ఆధారపడివుంటాయి. అందుచేత అతని జీవన విధానం, "నమ్మదగినదియు, పూర్ణాంగీకారమునకు యోగ్యమైనదియునై" యుంటుంది. (1తిమోతీ 1:15).

11. స్వంత డబ్బా కొట్టుకోడు, నాయకుడననే పోజివ్వడు. దేశంలో క్రైస్తవ్యానికి తానే సేవియర్‌ననే భావాన్ని కల్పించడు.అంటే ప్రైడ్ (గర్వం) ఫీలవ్వడు.

12. పదవీ వ్యామోహం కించిత్తు కూడా ఇతనిలో కానరాదు. స్టేజ్ క్రేజ్ వుండదు. దీన్నే హ్యూమిలిటీ (దీనత్వం, సేవక నాయకత్వం) అంటాము. సేవక లేక దీనత్వ నాయకత్వం తనలో ఎఫిషియన్సీ లోపించికాదు. ఇంటలిజెన్స్ తక్కువయ్యీ కాదు. ఇతరులను తనకన్నా యోగ్యులుగా భావించే ఉత్తమ క్రైస్తవ మనస్తత్వమది (ఫిలిప్పీ 2:4). "విరిగన మనస్సే దేవునికిష్టమైన బలులు" అనే బోధను వీరు గుర్తించినవారు.

సంఘాల్లోను సంస్థలోనూ నాయకత్వం నిజానికి హోదా కాదు. ఆ సంఘానికీ, సంస్థకూ సభ్యులైనవారు ఒక ప్రత్యేకమైన పని కొరకు ఎన్నుకోవటం అంటే ఫలాని పనిచేయాలని నియమించటమే. పనిచేయటాన్ని బట్టి నిన్ను ఎవ్వరూ వెంబడించరు. నీవు పనిచేసే విధానాన్ని బట్టి నిన్ను ఫాలో అవుతారు. అంటే నీవు పని చేసే విధానం, నీవు ప్రవర్తించే విధానం, నీ మాట తీరు, ప్రజలతో నీవు సంబంధాలు మెయింటెయిన్ చేసే విధానంలో స్వస్ఛత, ప్రేమ, యధార్థత వాక్కాయకర్మలలో నిజాయితీ, మంచితనం, దయాగుణం నీలో కనబడినప్పుడు ప్రజలు నిన్ను మంచి మాదిరిగా గుర్తించి వెంబడించడం ప్రారంభిస్తారు. అంతవరకూ నీవు ఒక పనిని నిర్వర్తించడానికి నియమించబడినవాడవే. అంటే ఆఫీసులో బాస్ పని చెప్పినట్టన్నమాట. కీలకమైన పరిస్థితులలో నీవు తీసుకొనే నిర్మాణాత్మకమైన నిర్ణయాలు నీ ఇమేజ్‌ను పెంచుతాయి. హీరో అవుతావు. ఫాలోయింగ్ వుంటుంది. అధికార ఝులుమ్ ప్రదర్శించేవాణ్ని, బాసిజం చేసే వాణ్ణి ప్రజలు మెచ్చుకోరు. అలా చేసేవారు తాత్కాలికంగా ప్రసంశింపబడిన కొద్దికాలంలోనే రంగు బయటపడిపోతుంది. ఎందుచేత నంటే వీరు "మనుష్యులకు కనబడునిమిత్తం తమ పనులన్నియు చేయుదురు; తమ రక్షరేకులు వెడల్పుగానూ తమ చెంగులు పెద్దవిగానూ చేయుదురు. విందులలో అగ్రస్థానములను సమాజమందిరములలో అగ్రపీఠములను, సంత వీధులలో వందనములను, మనుష్యులచేత బోధకులని పిలువబడుటయు కోరుదురు." (మత్తయి 23:5-7). దేవుడు పదే పదే చెప్పేదిమాత్రం "మీలో ఆలాగుండకూడదు. ఎవడు గొప్పవాడైయుండగోరునో వాడు మీ పరిచారకుడైయుండవలెను." (మత్తయి 20:26)

13. ప్రతీక్షణం తను చేసే పనికి 'పరలోకంలో ఆప్రూవల్ కలిగిందో లేదో (దేవునికనుకూలంగా చేస్తున్నానా లేదా) అనే స్పృహ కలిగివుంటాడు. దీనినే అకౌంటబిలిటీ అంటాం. (లెక్క ఒప్పజెప్పాల్సినబాధ్యత) ఈ దినాలలో సెన్సాఫ్ అకౌంటబిలిటీ లోపించిన స్థితి సమాజములో కొట్టొచ్చినట్టు కనిపిస్తుంది. **(సశేషం)** **– రెవ. ప్రియనాథ్ రూఫస్**

# GTCM PUBLICATIONS




## జీటీసీఎమ్ బైబిల్

### ప్రపంచ వ్యాప్త తెలుగు క్రైస్తవులకు జీటీసీఎమ్ సరిక్రొత్త కానుక

బహుళ ప్రయోజనకరమైన 92 పేజీల ఎక్స్‌ట్రా నోట్స్‌తో ప్రప్రథమంగా సిద్ధపరచబడిన బైబిల్
జీటీసీఎమ్ బిల్డింగ్ ప్రాజెక్ట్ నిమిత్తం తయారు చేయబడిన బైబిల్
జీటీసీఎమ్ వ్యవస్థాపకులు, అధ్యక్షులు, అపో. డా. లివింగ్‌స్టన్ గద్దె గారు
గుంటూరులో బహూకరించిన స్థలంలో నిర్మాణం కాబోతోన్న జీటీసీఎం భవన నిర్మాణ
ప్రాజెక్ట్ కు ప్రేమతో పదిహేను వందల రూపాయల పైబడి ఆర్థికంగా సహకరించే
ప్రతివారికీ కృతజ్ఞతతో ఈ బైబిల్ బహూకరించబడుతుంది.




































# ఫార్ ఈస్ట్ కాంటినెంటల్ కాన్ఫరెన్స్

విస్తరణ అభివృద్ధిని సూచిస్తుంది. ఆరేళ్లలో ఐదు వర్ల్డ్ సమిట్స్ జరపడానికి ప్రభువు కృపచూపించాక కాలము సంకుచితము గనుక జీటీసీయెమ్ దర్శన నెరవేర్పును మరింత వేగవంతం చేయాలనే దృఢసంకల్పంతో 2018 నుండి వీలైనన్ని కాంటినెంటల్ కాన్ఫరెన్సెస్ కూడా జరపాలని జీటీసీయెమ్ నిర్ణయించింది. దీనికి మార్గం పబ్లిక్ డిమాండ్ రూపంలో సుగమం చేసి దేవుడే చూపించాడు. ఈ మార్గంలో మొదటి అడుగు ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ దేశాల్లో వేయడానికి ప్రభువు పరిస్థితుల్ని అనుకూలింప చేస్తోన్నాడు. సిడ్నీ కాన్ఫరెన్స్ వెనువెంటనే ఏర్పాటు చేస్తోన్న కార్యక్రమాలు.

**ఫార్ ఈస్ట్ కాంటినెంటల్ కాన్ఫరెన్స్**
**గోల్డ్ కోస్ట్, ఆస్ట్రేలియా**
**16 - 18 ఫెబ్రువరి 2018**
**థీమ్ : అర్థవైున పాత్ర 2 తిమోతి 2:21**
**కాన్ఫరెన్స్ కో ఆర్డినేటర్ బ్రదర్ చార్ల్స్ నల్లిమెల్లి**
**ఫోన్ : +61405678430**

**ఫార్ ఈస్ట్ కాంటినెంటల్ కాన్ఫరెన్స్**
**ఆక్లాండ్, న్యూజిలాండ్**
**23 - 25 ఫెబ్రువరి 2018**
**థీమ్ : అర్థవైున పాత్ర 2 తిమోతి 2:21**
**కాన్ఫరెన్స్ కో ఆర్డినేటర్ బ్రదర్ పీటర్ రావెల**
**ఫోన్: 0064211068646**

**ఈ రెండు కాన్ఫరెన్సెస్ మధ్యలో దినాల్లో (19 - 22) లోకల్ టూర్ వుంటుంది**

## జీటీసీయెమ్ బిల్డింగ్ ఫండ్ విరాళాలు

**శ్రీమతి రత్న, షార్జా. 52,557 రూపాయలు.**

శ్రీమతి రత్న బజరగియాల్ యాదవ్ షార్జాలో మెయిడ్ గా పనిచేస్తోంది. ప్రభువు పరిచర్యలో ఆసక్తి మెండు. 2015లో జెరూసలేం కాన్ఫరెన్స్‌కి వచ్చినపుడు జీటీసీయెమ్ పరిచర్యను ప్రేమించి రూ. 12,000 కానుకగా పంపింది. నవంబర్ మొదటి వారంలో నాకు ఫోన్ చేసి జీటీసీయెమ్ బ్యాంక్ ఎకౌంట్ నెంబర్ అడిగింది. వెంటనే పై మొత్తాన్ని పంపింది. ఒక హౌస్ మెయిడ్ ఇంతమొత్తం ఎలా పంపగలిగింది? దేవుని యెడల, జీటీసియెమ్ పరిచర్య యెడల ఆమెకున్న అధికాసక్తి మాత్రమే. ప్రభువామెను బహుగా దీవించును గాక! **–రూఫస్**

అన్ని వివరాలకు జీటీసీఎమ్ ఆఫీసును సంప్రతించండి.

నూతన సంవత్సరములో మరోమారు కలసికొనే వరకు ఒకరినిమిత్తం ఒకరం ప్రార్థించుకొందాం.
దేవుని కృప మీకు తోడైయుండి ఆశీర్వదించును గాక.
క్రీస్తులో మీ సహదాసుడు **ప్రియనాథ్ రూఫస్,** ఎక్సెక్యుటివ్ డిరెక్టర్

ఫోన్ : 094949 08413, 098489 78222 ఈ మెయిల్ : rufus1410@gmail.com
**జి.టి.సి.ఎం. అడ్రస్ :** 11-115, చాపరాల వారి వీధి, అశోక్ నగర్, విజయవాడ-520007. ఫోన్: 0866-2555687.
మేనేజర్: 098660 83001, ఆఫీస్ అసిస్టెంట్: 099087 87745. Website: www.gtcm.org